250) మంగళకౌశిక

ప॥ దేవు డొక్కడే గురితెలిసినవారికి। యీవలావల చూచినా నిక లేదు తెఱగు॥

చ॥ కోపము మానితేనే కోటిజపాలు సేయుట। పాపము సేయకుంటేనే బలుతపము।
లోపల తా నూరకుంటే లోకమెల్లా జరించుట। మాపుదాకా వెదకినా మఱి లేదు తెఱగు॥

చ॥ పరకాంత నంటకుంటే బలుపుణ్యాలు సేయుట। సొరిది నాస మానుటే సోమపానము।
సరి మోనాన నుండుటే సన్యాసము చేకొనుట। యిరవైతే నంతకంటే నిక లేదు తెఱగు॥

చ॥ పలుసుఖదుఃఖముల బాసివుండునే మోక్షము। అల చంచలము మానుటది యోగము।
యిలపై శ్రీవేంకటేశు డిచ్చినసుజ్ఞాన మిది। యెలమి బుద్ధి బోల నిక లేదు తెఱగు॥